రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

# బ్రిటీష్ ప్రభుత్వం మరియు 'ఆపరేషన్ బ్లూ స్టార్'

**-అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

జూన్ 1984లో జరిగిన 'ఆపరేషన్ బ్లూ స్టార్' స్వాతంత్ర్య భారత దేశంలో ప్రభుత్వం తలపెట్టిన అతి వివాదాస్పదమైన చర్యల్లో ఒకటి. మితవాద అకాలీలను అణగత్రొక్కడం కొరకు, తీవ్రవాదుల పెరుగుదలను విస్మరించారు. స్వర్ణ దేవాలయంలో తీవ్రవాదులు సాయుదులుగా ఎక్కువ సంఖ్యలో గుమికూడడాన్ని నిరోధించడం పోయి, భారత ప్రభుత్వం మిన్నకున్నది. అలా చేయడం ద్వారా మితవాద సిక్కు రాజకీయవేత్తలు ఉనికిలో లేకుండా పోతారని భావించారు. 1984 ఎన్నికలకు ముందు పోలీసులు-సైనికేతర బలగాలు తీవ్రవాదులతో తలపడాలని, తద్వారా 1984 ఎన్నికలను 'పంజాబును, దేశాన్ని తీవ్రవాదం నుండి రక్షించామన్న' దేశభక్తి నినాదంతో గెలవాలనే ప్రణాళికను సిద్ధంచేసింది.

భారత ప్రభుత్వంలో ఉన్న అధికారులు ఈ సంఘటనను మరోలా రికార్డు చేసారు. కొన్ని సంవత్సరాల ముందు డాక్టర్ పి.సి. అలక్సాండర్ తన స్వీయ చరిత్రను విడుదల చేసినప్పుడు నేను కూడా అక్కడ ఉన్నాను. ఆయన మే-జూన్ 1984లో ప్రధాన మంత్రికి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు, అలా అప్పటి సంఘటనలపై ఆయనను మించిన సాక్షి ఎవరూ ఉండజాలరు. ఆయన పుస్తకంలోని ఆపరేషన్ బ్లూ స్టార్ పై ఉన్న అధ్యాయంలో డాక్టర్ పి.సి. అలక్సాండర్, సంత్ లోంగోవాల్ మధ్య మంతనాలు విఫలమవడంతో మే 1984 చివరి భాగంలో జెనరల్ వైద్యను పిలిచి, సైనిక చర్యకు సిద్ధంగా ఉండమని చెప్పడం జరిగింది. భారత దేశంలో దేశభక్తికి పేరుగాంచిన సిక్కు మతస్తులపై సైనిక దాడి జరపడం ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుంది అనే విషయంపై భారత ప్రభుత్వం పరిశోధక, రాజకీయ ఆరాలను తీసిందా? అప్పుడు అది భారత ప్రభుత్వానికి అంత అవసరం అనిపించలేదు. ఆపరేషన్ బ్లూ స్టార్ యొక్క పర్యవసానం సిక్కులను దూరం చేయడమే కాకుండా, శ్రీమతి ఇందిరా గాంధిపై హత్యకు పాల్పడడం, దేశ వ్యాప్తంగా సిక్కు మతస్తులను మూకుమ్మడిగా హత్య చేయడం జరిగాయి.

ఒక వైపు భారత దేశంలో మనము 'ఆపరేషన్ బ్లూ స్టార్' వివాదంపై మన తీర్పును గురించి వాదిస్తూ ఉంటే, బ్రిటన్ లో ప్రచురించిన కొన్ని పత్రాలు విభిన్నమైన విషయాలను వెలుగులోకి తెస్తున్నాయి. ఇంగ్లండులో వారి రహస్య ప్రభుత్వ పత్రాలను 30 ఏండ్ల తరువాత విడుదల చేస్తారు. ఫిబ్రవరి 1984కు సంబంధించిన పత్రాలను ఇప్పుడు ప్రచురించారు. అవి ఇప్పటివరకు అతి రహస్యమైన పత్రాలుగా పేర్కొనబడినవి.

బ్రిటన్ 10, డౌనింగ్ స్ట్రీట్ లోఉండే *(ప్రధాన మంత్రి కార్యాలయంలోని)* ప్రధాన కార్యదర్శి ఫిబ్రవరి 6, 1984 నాడు వారి విదేశాంగ, బ్రిటిష్ సామ్రాజ్య ఉమ్మడి దేశాల కార్యాలయంకు చెందిన బ్రియాన్ ఫాల్ అనే అతనికి వ్రాసిన ఉత్తరంలో ప్రభుత్వ వ్యతిరేక సిక్కులను స్వర్ణ దేవాలయం నుండి తొలగించబోతున్నట్టు తెలిపారు. "విదేశాంగ కార్యదర్శి *(మన విదేశాంగ మంత్రి సమానులు)* ప్రతిపాదించినట్టుగా ఆయన ముందుకు వెళ్ళాలి, అని ప్రధాన మంత్రి గారు ఆశిస్తున్నారు. మన సలహాదారు యొక్క పర్యటనపై నివేదికను, భారత దేశస్తులు ఈ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతే దానిని గురించి హోం శాఖ కార్యదర్శికి *(మన హోం శాఖామంత్రి సమానులు)* పంపాల్సిన వివరాలను గురించి ఆమె తెలుసుకో దలచింది," అని ఆయన దానిలో వ్రాసారు. అంటే 'ఆపరేషన్ బ్లూ స్టార్' ప్రణాళికను బ్రిటిష్ సలహాల కనుగుణంగా సిద్ధంచేసారా?

అలా, మే 1984 లో మంతనాలు విఫలం అవడం ఆపరేషన్ బ్లూ స్టార్ కు దారి తీసింది అని మనకు విన్నవించిన విధంగా కాకుండా, భారత ప్రభుత్వం అధికారాన్ని ధిక్కరిస్తున్న సిక్కులను పవిత్ర స్వర్ణ దేవాలయం నుండి తొలగించే పథకంపై బ్రిటీష్ ప్రభుత్వంతో మంతనాలు జరిపింది. ఈ ఉత్తరాన్ని పురస్కరించుకొని బ్రియాన్ ఫాల్ గారు హోం శాఖ కార్యదర్శికి 23/2/1984 నాడు ఒక ఉత్తరం వ్రాసారు. ఇంగ్లండులో ఉన్న సిక్కులపై దాని ప్రభావం ఎలా ఉంటుంది అన్న వివరాలను ఆయన ఈ ఉత్తరంలో వ్రాసారు. అది స్పష్టంగా ఇలా పెర్కొన్నది, "భారత అధికారులు అమృతసర్ లోని స్వర్ణ దేవాలయంలోని సిక్కు ఉగ్రవాదులను తొలగించాలన్న పథకంపై బ్రిటీష్ సలహాను కోరింది. ప్రధాన మంత్రి మన్ననలు పొందడం, ఎస్.ఎ.డి. విభాగానికి సంబంధించిన అధికారి భారత దేశాన్ని సందర్శించి, ఒక పథకాన్ని తయారుచేసి దానికి శ్రీమతి ఇండియారా గాంధి అనుమతిని పొందిన పిదప, విదేశాంగ శాఖా కార్యదర్శిగారు భారత కోరికను మన్నించడానికి నిర్ణయించారు. భారత ప్రభుత్వం ఈ పథకాన్ని త్వరలో అమలుచేస్తుందని విదేశాంగ శాఖ కార్యదర్శి విశ్వసిస్తున్నారు." ఈ రహస్య పత్రాలను 30 ఏండ్ల తరువాత వాటిని రహస్య పరిదినుంది తొలగించి విడుదల చేయడం ద్వారా శ్రీమతి ఇందిరా గాంధి ఆ విధంగా వ్యవహరించడానికి పురమాయించిన సలహా

వెనుక విదేశాంగ హస్తం ఉన్నదని మనకు తెలుస్తున్నది. భారత సైనికదళానికి ఈ విషయాన్ని మే 1984 చివరిలో తెలిపింది. ఈ విషయంలో ప్రభుత్వం జరిపిన రాజకీయ మంతనాలు చాలా తక్కువ. ఈ విషయంలో మరే ఇతర దేశాన్నయినా సంప్రదించారా? బ్రిటీష్ ప్రభుత్వాన్ని పిబ్రవరి 1984 లోనే సంప్రదించారు అంటే, భారత ప్రభుత్వం ఈ సమస్యను మొదటి దశలోనే తుంచడానికిగానీ, ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా తీవ్రవాదులను స్వర్ణ దేవాలయం నుండి తొలగించడానికి గానీ, ప్రయత్నించలేదు అనే ఆలోచనను బలపరుస్తున్నది. అది జాతీయ అవసరాలకు, ఖచ్చితంగా సిక్కుల అవసరాలకు భంగం కలిగిస్తున్నప్పటికీ, ప్రభుత్వం పవిత్రమైన స్వర్ణ దేవాలయ ప్రాంగణంలోకి చొరబడాలనికే నిర్ణయించింది.

ఇప్పుడు కొన్ని బ్రిటీష్ పత్రాలు వెలుగులోకి వచ్చాయి. వాటికి ముప్పై ఏండ్లు నిండడంతో, మరికొన్ని నెలల్లో పిబ్రవరి నుండి జూన్ 1984 నాటి పత్రాలు వెలుగులోకి వస్తాయి. ఇటువంటి పరిస్థితుల్లో భారత ప్రభుత్వం అసలు నిజాలను మనకు తెలపాల్సిన అవసరం ఉన్నది. ఆపరేషన్ బ్లూ స్టార్ ఒక వ్యూహాత్మక తప్పిదమా, అన్న విషయంపై భారత ప్రజలు తమ నిర్ణయాన్ని తీసుకొనేందుకు అది దోహద పడుతుంది.

✵✵✵✵✵